# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## ప్రాంతీయ వార్తలు

**తేది : 28-04-2026** **సమయం : 6.45 గంటలు**

---

# ముఖ్యాంశాలు

1. **ఆంధ్రప్రదేశ్ లోని విశాఖపట్నంలో గూగుల్ డేటా సెంటర్ కు కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈరోజు శంకుస్థాపన చేస్తారు.**

2. **ఆంధ్రప్రదేశ్ లో పర్యటిస్తున్న ఉపరాష్ట్రపతి సి.పి.రాధాకృష్ణన్ తిరుమల శ్రీవెంకటేశ్వరస్వామి వారిని ఈరోజు దర్శించుకుంటారు.**

3. **ఆంధ్రప్రదేశ్‌లో పెట్రోల్, డీజిల్ సరఫరా సాధారణ స్థితికి చేరుకునేంత వరకు అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు.**

4. **తెలంగాణ ప్రభుత్వం మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.**

==========================

ఆంధ్రప్రదేశ్ లోని విశాఖపట్నంలో గూగుల్ డేటా సెంటర్ కు కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈరోజు శంకుస్థాపన చేస్తారు. భీమిలి నియోజకవర్గం ఆనందపురం మండలం తర్లువాడలో గూగుల్ ఏర్పాటు చేయబోయే 'మెగా డేటా పార్కు'కు శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్యమంత్రితో పాటు ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ పాల్గొంటారు. శంకుస్థాపన అనంతరం ఐటీ రంగానికి సంబంధించిన నిపుణులు, ప్రజాప్రతినిధులు, గూగుల్ భాగస్వాములుగా ఉన్న సంస్థల ప్రతినిధులతో నిర్వహించే సభలో ముఖ్యమంత్రి పాల్గొంటారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు ఎం. శ్రీ భరత్ నిన్న పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ,

వాయిస్..30.. సెకన్లు

---

ఆంధ్రప్రదేశ్‌లో పర్యటిస్తున్న ఉపరాష్ట్రపతి సి.పి.రాధాకృష్ణన్ తిరుమల శ్రీవెంకటేశ్వరస్వామి వారిని ఈరోజు దర్శించుకుంటారు. నిన్న తిరుమలలోని పద్మావతి విశ్రాంతి గృహానికి చేరుకున్న ఉప రాష్ట్రపతికి టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడు, టిటిడి అధికారులు స్వాగతం పలికారు.

విశాఖపట్నంలోని ఆంధ్ర విశ్వవిద్యాలయం శతాబ్ది మహోత్సవాలలో ఉపరాష్ట్రపతి సి.పి.రాధాకృష్ణన్ నిన్న పాల్గొన్నారు. ఈ వేడుకల్లో ఉపరాష్ట్రపతితో పాటు, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, గవర్నర్ ఎస్

అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, క్రికెట్ క్రీడాకారులు సచిన్, సినీ దర్శకులు త్రివిక్రమ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం శతాబ్ది ఉత్సవాల సందర్భంగా ఉపరాష్ట్రపతి మాట్లాడుతూ... ఆంధ్ర విశ్వవిద్యాలయంలో చదువుకుని ఎందరో ఉన్నత స్థానాలకు వెళ్లారని అన్నారు. వందేళ్ల ప్రయాణంలో ఆంధ్ర విశ్వవిద్యాలయం సమాజానికి ఎంతో సేవ చేసిందని ఉపరాష్ట్రపతి పేర్కొంటూ,

వాయిస్.. 30 సెకన్లు

---------------------------

ఆంధ్రప్రదేశ్ లోని విశాఖపట్నంలో గూగుల్ డేటా సెంటర్ కు కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈరోజు శంకుస్థాపన చేస్తారు. భీమిలి నియోజకవర్గం ఆనందపురం మండలం తర్లువాడలో గూగుల్ ఏర్పాటు చేయబోయే 'మెగా డేటా పార్కు'కు శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్యమంత్రితో పాటు ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ పాల్గొంటారు. శంకుస్థాపన అనంతరం ఐటీ రంగానికి సంబంధించిన నిపుణులు, ప్రజాప్రతినిధులు, గూగుల్ భాగస్వాములుగా ఉన్న సంస్థల ప్రతినిధులతో నిర్వహించే సభలో ముఖ్యమంత్రి పాల్గొంటారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు ఎం. శ్రీ భరత్ నిన్న పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ,

వాయిస్..30.. సెకన్లు

---------------------------

ఆంధ్రప్రదేశ్‌లో పెట్రోల్, డీజిల్ అంతరాయాలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు క్యాంపు కార్యాలయం నుంచి నిన్న సమీక్ష నిర్వహించారు. పరిస్థితి సాధారణ స్థితికి చేరుకునేంత వరకు అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. రాష్ట్రంలోని వివిధ పెట్రోల్ బంకులకు ఐఓసీఎల్, బీపీసీఎల్, హెచ్ పి సీఎల్ వంటి చమురు సంస్థల నుంచి పెట్రోల్ సరఫరా చేసేలా చర్యలు తీసుకుంటున్నామని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. రాష్ట్రంలోని అనేక జిల్లాల్లో ఇంధన లభ్యత మెరుగుపడుతోందని అధికారులు తెలిపారు. ఈ అంశంపై పౌర సరఫరాల శాఖ కమిషనర్ కన్నబాబు మాట్లాడుతూ,

వాయిస్..25.. సెకన్లు

---------------------------

తక్కువ వ్యయంతో విద్యుత్ ఉత్పత్తిపై నిరంతర అధ్యయనం అవసరమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు పేర్కొన్నారు. గుంటూరు జిల్లా ఉండవల్లిలోని క్యాంపు కార్యాలయంలో విద్యుత్ శాఖపై సంబంధిత అధికారులతో ముఖ్యమంత్రి నిన్న సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ విద్యుత్ కొనుగోలు ఛార్జీలను యూనిట్‌కు 4 రూపాయల 60 పైసలకు తగ్గించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విద్యుత్ అవసరాలకు అనుగుణంగా పునరుత్పాదక విద్యుత్ పై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. 2028-29 నాటికి రాష్ట్రంలో సగానికి పైగా విద్యుత్ రెన్యూవబుల్ ఎనర్జీ ద్వారా రావాలని లక్ష్యంగా పెట్టుకోవాలని చెప్పారు.

---------------------------

తెలంగాణ ప్రభుత్వం మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి

అన్నారు. మహిళలు, చిన్నారుల భద్రత కోసం హైదరాబాద్ పోలీసులు ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొని... మహిళా భద్రతా విభాగం 'స్పందన' బృందాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఇప్పటికే 'షీ టీమ్స్', 'స్టాండ్ విత్ హర్' వంటి కార్యక్రమాల తరువాత 'స్పందన' పేరుతో మరో కీలక కార్యక్రమాన్ని ప్రారంభించామని చెప్పారు. మహిళల రక్షణకు తక్షణ చర్యలు తీసుకునే విధంగా ఈ బృందాలు పనిచేస్తాయని ముఖ్యమంత్రి తెలుపుతూ..

వాయిస్ ..25.. సెకన్లు

---

ఆంధ్రప్రదేశ్ లోని విశాఖపట్నంలో ఏర్పాటు కానున్న గూగుల్ ఏఐ డేటా సెంటర్ భారత డిజిటల్ రంగంలో ఒక మైలురాయిగా నిలవనుందని సూక్ష్మ చిన్న మధ్యతరహా పరిశ్రమల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. ఈ ప్రాజెక్ట్ పనులకు ఈరోజు శంకుస్థాపన చేయనున్న నేపథ్యంలో ఒక ప్రకటన విడుదల చేశారు. 87 వేల 520 కోట్ల రూపాయల పెట్టుబడితో వెయ్యి మెగావాట్ల సామర్థ్యంతో ఈ ఏఐ డేటా సెంటర్ హబ్ నిర్మాణం జరుగనుందన్నారు. ఇది ఆంధ్రప్రదేశ్ చరిత్రలోనే అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి ప్రాజెక్టుగా నిలవనుందని చెప్పారు. ఈ డేటా సెంటర్ ద్వారా కృత్రిమ మేధ రంగంలో ఆవిష్కరణలు వేగవంతం కావడంతో పాటు, విశాఖపట్నం నగరం ప్రపంచ స్థాయి టెక్నాలజీ కేంద్రంగా మారుతుందని మంత్రి పేర్కొన్నారు.

---

ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు బ్యాంకులు తమ వంతు సహకారం అందించాలని ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. తూర్పుగోదావరి జిల్లా నిడదవోలులో ఏర్పాటు చేసిన ఐడీబీఐ బ్యాంక్ నూతన శాఖను ఆయన నిన్న ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, అన్ని వర్గాల ప్రజలకు బ్యాంకింగ్ సేవలు చేరువ కావాలని అన్నారు. ఐడీబీఐ బ్యాంక్ దేశంలో అత్యుత్తమ సేవలు అందిస్తున్న బ్యాంకుల్లో ఒకటిగా గుర్తింపు పొందిందన్నారు.

---

ఆంధ్రప్రదేశ్‌లో ఎండల తీవ్రత కొనసాగుతోంది. రాష్ట్రంలోని మార్కాపురం జిల్లా కంభంలో 45.7 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. ఈరోజు రాష్ట్రంలోని 19 మండలాల్లో తీవ్ర వడగాలులు, 21 మండలాల్లో వడగాలులు వీచే అవకాశం ఉందని వెల్లడించింది.

తెలంగాణ రాష్ట్రంలో రానున్న మూడు రోజుల పాటు తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని హైదరాబాద్‌లోని వాతావరణ కేంద్రం తెలిపింది.

====================